**మండల్ స్ఫూర్తితో బి.సిలు స్వతంత్ర రాజకీయ శక్తిగా ఎదగాలి**




3లో..

www.bhadradrinews.com

# భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily

**జర్నలిస్టుల ఆత్మగౌరాన్ని కాపాడి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలి**



4వ పేజీల్లో

హైదరాబాద్, సంపుటి : 4 సంచిక: 205, బుధవారం 26-8-2026 ఎడిటర్ : చెంగపొంగు సైదులు పేజీలు : 6 వేల : 5

Published from Khammam,Circulated by Hyderabad, Karimnagar, adilabad, Nizamabad, Warangal, Nalgonda, Mahabubnagar, Khammam

# కొండా సురేఖ, చినారెడ్డిలపై వేటుకు క్రమశిక్షణ కమిటీ నిర్ణయం



**నివేదికలో కఠిన చర్యలకు సిఫార్సులు.. పిసిసి చీఫ్‌కు నివేదిక అందించిన మల్లు రవి**

**కాంగ్రెస్‌లో క్రమశిక్షణ ముఖ్యమని స్పష్టీకరణ.. పార్టీలైన్ దాటితే చర్యలు ఉండాల్సిందేనని వెల్లడి**

**కేంద్ర కమిటీ తీసుకునే నిర్ణయాలను బట్టి చర్యలు.. మీడియా సమావేశంలో క్రమశిక్షణా కమిటీ ఛైర్మన్ మల్లు రవి**

**హైదరాబాద్, ఆగస్టు 25**

కాంగ్రెస్‌లో రెండు వికెట్లు పడబోతున్నాయి. కాంగ్రెస్ క్రమశిణు ఉల్లంఘించిన ఇద్దరు నేతలను ఆయా పదవుల నుంచి తొలగించబోతున్నారు. పిసిసి క్రమశిక్షణా కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు ఉండబోతున్నాయని తెలుస్తోంది. ఈ కక్రమంలో మంత్రి కొండా సురేఖ, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిలపై క్రమశిక్షణ కమిటీ రూపొందించిన నివేదిక పీసీసీ అధ్యక్షుడు ..మిగతా 2లో



## న్యాయపరమైన చిక్కులు లేకుండా నిర్వహణ

# భూ సేకరణ వేగవంతం

## అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్, ఆగస్టు 25 :**

మూసీ ప్రాజెక్ట్ కోసం భూ సేకరణను వేగవంతం చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ల్యాండ్ పూలింగ్‌పైన స్పష్టమైన విధానం రూపొందించు కోవాలన్నారు. మూసీ ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూముల సేకరణ కోసం స్పష్టమైన విధానం తయారు చేసుకోవాలని సూచించారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా చూడాలన్నారు. మూసీ ప్రాజెక్టు ఫేజ్ 2కి వీలైనంత త్వరగా టెండర్‌లను పిలవాలని తెలిపారు. ప్రాజెక్ట్‌లకు అతి తక్కువ వడ్డీకి వచ్చే రుణాలపైన మునిసిపల్ కమిషనర్‌లు దృష్టి సారించాలని సీఎం తెలిపారు. టీడీఆర్‌పై ప్రతి వారం సమీక్ష జరగాలని చెప్పారు. మంచిరేవుల ఓంకారేశ్వరస్వామి ఆలయం టెండర్లు తక్షణం పిలవాలని ఆదేశించారు. కొత్వాల్ గూడా బర్డ్స్ పార్క్‌కు మరింత ప్రచారం కల్పించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచనలు చేశారు. త్వరగా పనులు జరిగేలా చూడాలన్నారు. పనుల్లో ఆలస్యం తగదని, నిర్ణీత సమయంలోగా ప్రాజెక్టుల పూర్తికి ముందుకు సాగాలని అన్నారు. హెచ్ఆర్‌డి బోధి పెవిలియన్‌లో జరిగిన ఈ సమీక్షా సమావేశానికి సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, హెచ్ఎండిఎ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, మల్కాజ్‌గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, సైబరాబాద్ కమిషనర్ సృజన, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, మేడ్చల్ కలెక్టర్ మను చౌదరి, ఎంఆర్డీసీఎల్ ఎండీ ఈ.వి. నరసింహా రెడ్డి, ఎంఆర్డీసీఎల్ జేఎండీ గౌతమి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.






## కేంద్ర క్యాబినెట్ విస్తరణ..?

**పలు రాష్ట్రాల్లో ఎన్నికల దృష్ట్యా మార్పులు**

**ఖాళీలను భర్తీ చేసే యోచనలో కమలదళం**

**న్యూఢిల్లీ, ఆగస్టు 25 :**

కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ, విస్తరణపై రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చ జరుగుతోంది. పలు రాష్ట్రాల్లో రాబోయే అసెంబ్లీ ఎన్నికలు, భవిష్యత్ రాజకీయ సమీకరణాలు, మంత్రిత్వ శాఖల్లో పనిభారాన్ని తగ్గించే వ్యూహంలో భాగంగా ఈ మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. రాజ్యాంగ నిబంధనల ప్రకారం కేంద్ర మంత్రివర్గంలో గరిష్టంగా 81 మంది సభ్యులకు అవకాశం ఉండగా, ప్రస్తుతం అందులో కొన్ని పదవులు ఖాళీగా ఉన్నాయి. యువతకు, మహిళలకు మరియు వివిధ ప్రాంతాలకు ప్రాతినిధ్యం పెంచే దిశగా ఆలోచనలు సాగుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. పలువురు మంత్రులు బహుళ శాఖల బాధ్యతలను నిర్వహిస్తుండటంతో, పనిభారాన్ని ..మిగతా 2లో

## ట్రంప్ తీరుతో అమెరికా చదువులపై విద్యార్థుల్లో అనాసక్తి



**ఉద్యోగార్థుల్లోనూ పెరుగుతున్న నిరాశ**

**ట్రంప్ ఆంక్షలతో విసుగెత్తుతున్న భారతీయులు**

**చదువుల కోసం వెళ్లేవారి సంఖ్య గణనీయంగా తగ్గుదల**

**వాషింగ్టన్, ఆగస్టు 25 :**

ట్రంప్ తీరుతో అమెరికాలో ఉంటున్న భారతీయులకు, అమెరికా వెళ్లాలనుకుంటున్న విద్యార్థులకు సైతం విసుగు వస్తోంది. పదేపదే ఏదో ఒక ఆంక్ష కారణంగా అక్కడి విశ్వవిద్యాలయాలు కూడా ఆర్థికంగా దెబ్బతింటున్నాయి. భారతీయ విద్యార్థుల రాక తగ్గిందని అక్కడి సంస్థలు ఆందోళన చెందుతున్నాయి. మాస్ డిపోర్టేషన్, అరెస్టులు, ఆంక్షలతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వలసదారులపై విరుచుకుపడుతున్నారు. దీంతో ఆ దేశానికి వెళ్లాలనుకునే భారత విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గిపోతోంది. 'కామన్ యాప్' నివేదికల ప్రకారం.. 2024-25 విద్యా సంవత్సరంలో వివిధ అండర్ ..మిగతా 2లో



# మంత్రి పొంగులేటిని భర్తరఫ్ చేయాలి

**22ఎ భూములపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి**

**అసెంబ్లీలో ఈ అంశంపై సర్కార్‌ను నిలదీస్తాం.. బిఆర్ఎస్ నేత హరీశ్ రావు డిమాండ్**

**హైదరాబాద్ ఆగస్ట్ 25:**

మొత్తం 22ఎ నిషేధిత భూముల అక్రమాలపై తక్షణమే హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, అసలు ఈ భూములను ఎవరు నిషేధిత జాబితాలో పెట్టమన్నారో నిజాలు బయటపడాలని బిఆర్ఎస్ నేత హరీశ్ రావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే ఈ వ్యవహారంపై శ్వేతపత్రం విడుదల చేయాలని, నిషేధిత జాబితాను వెబ్‌సైట్‌లో ఎందుకు బ్లాక చేశారో సమాధానం చెప్పాలని అన్నారు. ప్రజల భూములతో చెలగాటమాడుతున్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ముఖ్యమంత్రి తక్షణమే బర్తరఫ్ చేయాలని కోరారు. బాధితుల పక్షాన నిలబడి సెప్టెంబర్ 7న ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తెస్తామని, సభను స్తంభింపజేసి అయినా ..మిగతా 2లో




# కేంద్రంలో కొత్త తరానికి అవకాశం?



**యువతకు బాధ్యతలు అప్పగించి, వారికి పని చేసే అవకాశాన్ని కల్పించాలి**

**నేను చేయాలను కున్నంత కాలం పనిచేశాను,ప్రస్తుతం మునుపటిలా చేయ లేకపోతున్నా**

**బిజెపిలో కలకలం రేపుతున్న కేంద్రమంత్రి గడ్కరీ వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:**

కేంద్ర మంత్రిమండలిలో మార్పులు చేర్పులపై గత కొంతకాలంగా ఊహాగానాలు వినిపిస్తున్న వేళ కేంద్ర మంత్రని నితిన్ గడ్కరీ వ్యాఖ్యలు రాజకీయకాకను రేపుతున్నాయి. యువతరానికి బాధ్యతలు అప్పగించాల్సిన సమయం వచ్చిందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. కొత్తతరానికి బాధ్యతలు అప్పగించాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ ..మిగతా 2లో

# కొండా సురేఖ, చినారెడ్డిలపై వేటుకు క్రమశిక్షణ కమిటీ నిర్ణయం

**మొదటి పేజీ తరువాయి...**

మహేశ్‌కుమార్ గౌడ్‌కు అందింది. ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి, వైస్ ఛైర్మన్ శ్యామ్ మోహన్ ఈ నివేదికను మహేశ్‌కుమార్ గౌడ్‌కు అందజేశారు. కొండా సురేఖ, చిన్నారెడ్డిపై చర్యలకు కమిటీ సిఫార్సు చేసినట్లు సమాచారం. కుమార్తె సుస్మిత వ్యాఖ్యలను సురేఖ ఖండించాల్సిందని కమిటీ అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. మొత్తంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కి క్రమశిక్షణా కమిటీ సమర్పించిన నివేదిక రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. బీసీ సంక్షేమ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖతో పాటు ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డిలను వారి పదవుల నుంచి తక్షణమే తప్పించాలని కమిటీ తన నివేదికలో స్పష్టంగా సిఫార్సు చేసినట్లు సమాచారం. వీరిద్దరి వైఖరి, వివాదాస్పద వ్యాఖ్యలు , శైలి వల్ల పార్టీకి మాత్రమే కాకుండా, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా ప్రజల్లో తీవ్ర చెడ్డపేరు వస్తోందని కమిటీ తన నివేదికలో కుండబద్దలు కొట్టింది. సీనియర్ నాయకులుగా ఉండి పార్టీ రహితమైన, వివాదాస్పద రీతిలో ప్రవర్తించడం వల్ల ప్రభుత్వ ఇమేజ్ దెబ్బతింటోందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పదవుల నుంచి తొలగించాలని సిఫార్సు.. అధిష్టానం నిర్ణయంపై ఉత్కంఠ ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఐక్యతను కాపాడటానికి, ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని క్రమశిక్షణా కమిటీ అభిప్రాయపడింది. అందుకే మంత్రి కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించాలని, అలాగే చిన్నారెడ్డిని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి తప్పించాలని సిఫార్సు చేస్తూ ఉన్నత స్థాయికి నివేదికను పంపినట్లు తెలుస్తోంది. క్రమశిక్షణా కమిటీ ఇచ్చిన ఈ కీలక నివేదిక కాంగ్రెస్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారగా, దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ అధిష్టానం ఏ విధమైన కఠిన నిర్ణయం



తీసుకుంటారోనన్న ఉత్కంఠ ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో నెలకొంది. నివేదిక సమర్పించిన అనంతరం గాంధీభవన్‌లో క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి మీడియాతో మాట్లాడారు. కొండా సురేఖ, చిన్నారెడ్డి ఇచ్చిన వివరణ ఆధారంగా పీసీసీ అధ్యక్షుడికి నివేదిక ఇచ్చామని చెప్పారు. కాంగ్రెస్ గౌరవాన్ని దెబ్బతీసే పనులు ఎవరూ చేయొద్దని.. వచ్చే ఎన్నికల్లో పార్టీకి నష్టం కలిగేలా ఎవరూ మాట్లాడవద్దన్నారు. అన్ని అంశాలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక ఇచ్చాం. హద్దులు దాటిన నేతలందరికీ స్పష్టమైన హెచ్చరిక ఇవ్వాల్సిన అవసరం ఉంది. క్రమశిక్షణా చర్యలు కఠినంగా ఉండాలని నివేదిక ఇచ్చాం అన్నారు. అందులో ఏముందో ముందే చెబితే అధిష్ఠానం నుంచి నాకు నోటీసులు వస్తాయి. పార్టీ అంతర్గత వ్యవహారాలను ఎవరూ బయటపెట్టొద్దని ప్రధానంగా నివేదికలో పేర్కొన్నాం. కొండా సురేఖ, చిన్నారెడ్డి వ్యక్తిగతంగా కలవలేదు. గాంధీభవన్‌లో వివరణ లేఖ ఇచ్చి వెళ్లారు. ఈ నివేదికను సీఎం రేవంత్‌కు ఇవ్వలేదు. పార్టీకి సంబంధించిన విషయం కాబట్టి పీసీసీ అధ్యక్షుడికి అందజేశాం. ఈ విషయంలో ఊహాజనిత అంశాలు ప్రచారం చేయొద్దని మల్లు రవి అన్నారు. అయితే కొండా సురేఖ, చిన్నారెడ్డిపై పీసీసీ అధ్యక్షుడికి సమర్పించిన నివేదికలో క్రమశిక్షణ కమిటీ పలు సిఫార్సులు చేసినట్లు సమాచారం. పార్టీ నియమాలను కొండా సురేఖ ఉల్లంఘించడం ఇది మూడోసారి. ఇంకా ఉపేక్షిస్తే పార్టీకి తీరని నష్టం వాటిల్లుతుందని, సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించాలని సిఫార్స్ చేసినట్లు తెలుస్తోంది. సీనియర్ నేతగా ఉన్న చిన్నారెడ్డి పార్టీలో సుదీర్ఘకాలం ఎన్నో పదవులు అనుభవించారు. క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్‌గానూ పనిచేశారు. ఆయన కూడా పార్టీకి నష్టం కలిగించేలా మాట్లాడారు. క్యాబినెట్ ర్యాంకు పదవిలో ఉన్న చిన్నారెడ్డిని కూడా ఆ పదవి నుంచి తొలగించాలని క్రమశిక్షణ కమిటీ సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. కమిటీ నివేదిక నేపథ్యంలో ఈ ఇద్దరు నేతలపై కాంగ్రెస్ పార్టీ తీసుకునే నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది. మంత్రి కొండా సురేఖ, చిన్నారెడ్డిపై పూర్తి అంశాలతో నివేదికను పొందుపరిచి టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌కు అందజేశారు. దీనిని పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌కు పంపారని తెలిపారు. మంగళవారం వీరిపై మీడియాలో వచ్చిన కథనాలను చూసి ఓ అంచనాకు వచ్చామని మల్లు ర వి పేర్కొన్నారు. అలాగే గత విషయాలను కూడా పరిగణలోకి తీసుకున్నామని వివరించారు. ఈ నివేదికను ఏఐసీసీ చీఫ్, పార్టీ జనరల్ సెక్రటరీకి కూడా పంపిస్తారని అన్నారు. కాంగ్రెస్ హై కమాండ్ ఆదేశాల మేరకు వారిపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో నాయకులు, క్యాడర్‌కు ఒక మెసేజ్ ఇవ్వాలని అనుకుంటున్నామని మల్లు రవి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కమిటీలో క్రమశిక్షణ ప్రధానమైనదని పేర్కొన్నారు. క్రమశిక్షణపైనే పార్టీ గౌరవం ఆధారపడి ఉంటుందన్నారు. ఆ గౌరవం ఉంటేనే మళ్ళీ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. పార్టీపై నెగెటివ్ అభిప్రాయాన్ని కలిగించకుండా ఉండాలంటే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిందని అభిప్రాయపడ్డారు. అధిష్ఠానం దీనిపై సమీక్షించి ఏ నిర్ణయం తీసుకున్నా, ఆ వివరాలను మీడియా ద్వారా వెల్లడిస్తామని ఆయన పేర్కొన్నారు.

# మంత్రి పొంగులేటిని భర్తరఫ్ చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**

బాధితులకు న్యాయం జరిగేలా పోరాడతామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన తమ్ముడికి మాత్రం వందల కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను కట్టబెడతారని, సామాన్య ప్రజల ఆస్తులను మాత్రం 22ఎలో పెట్టి ఇబ్బందుల పాలు చేస్తారని హరీశ్ రావు విమర్శించారు. చివరికి అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్, సీఎం ఇల్లు కూడా 22ఎ నిషేధిత జాబితాలోనే ఉన్నాయంటే ఈ ప్రభుత్వ పనితీరు ఎంత అధ్వాన్నంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ప్రభుత్వ భూములున్నా హెచ్‌ఎండీఏ, టీజీఐఐసీ, హౌసింగ్ బోర్డు భూములతో పాటు పిల్లలు ఆడుకునే వెయ్యి గజాల పార్కును కూడా రేవంత్ రెడ్డి అమ్మకానికి పెట్టారని, ఇలా అమ్ముకుంటూ పోతే రేపు బడికి, గుడికి, చివరకు స్మశాన వాటికకు కూడా భూమి మిగలదని ధ్వజమెత్తారు. కమీషన్ల కక్కుర్తి కోసమే సామాన్య ప్రజల ఆస్తులను ప్రభుత్వం నిషేధిత జాబితాలోకి నెట్టిందని బీఆర్‌ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ ఎం.జే. గార్డెన్స్‌లో 22ఎ భూముల సమస్యలతో సతమతమవుతున్న బాధిత కుటుంబాల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, గోరేటి వెంకన్న తదితరులతో కలిసి బాధితుల ఆవేదనను స్వయంగా అడిగి తెలుసుకున్న హరీశ్ రావు, బీఆర్‌ఎస్ పార్టీ పక్షాన వారికి పూర్తి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై పదునైన విమర్శలు గుప్పించారు. 22 ఎ కుట్ర వెనుక భారీ కమీషన్ల బాగోతం దాగి ఉందన్న ఆయన, ఈ అక్రమాల్లో ఏ-1గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏ-2గా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారని ఆరోపించారు. 50-50 కమీషన్ల కోసమే లక్షలాది మంది ప్రజలను నిద్రలేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. 98 శాతం భూములను 22ం జాబితా నుంచి తొలగించామని మంత్రి పొంగులేటి పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని, అదే నిజమైతే వందలాది మంది బాధితులు తమ గోడు వెళ్లబోసుకోవడానికి ఇక్కడికి ఎందుకు వస్తారని ప్రశ్నించారు. తప చేసింది ప్రభుత్వం అయితే, దానిని సరిదిద్దుకోవడానికి దరఖాస్తుల పేరుతో సామాన్యులు ఆఫీసుల చుట్టూ ఎందుకు తిరగాలని నిలదీశారు. 58 ఏళ్ల క్రితం ఏర్పడిన పద్మారావు నగర్ ఫేజ్-1, 1950ల నాటి స్పిం-రగ్ ఫీల్డ్, నిజాంపేట్ లాంటి కాలనీల్లోని దశాబ్దాల క్రితం నాటి పట్టా భూములను కూడా 22ంలో చేర్చడం తుగ్లక చర్య కాక మరేమిటని హరీశ్ రావు ప్రశ్నించారు. మహబూబ్‌నగర్‌కు చెందిన ఒక కాంగ్రెస్ ఎమ్మెల్యే స్పిం-రగ్ ఫీల్డ్ కాలనీలో విల్లాకు, ఎ-లాట్‌కు రూ.30 వేలు వసూలు చేస్తున్నారని, డబ్బులు ఇస్తేనే పని అవుతుందని బాధితులు బహిరంగంగా వాపోతున్నారని తెలిపారు. అమీన్‌పూర్ నుంచి వచ్చిన బాధితుడిని ఎంఆర్వో, ఆర్డీవో, కలెక్టర్ అని తిప్పించుకుని, చివరకు బయట బ్రోకర్లను కలిస్తేనే పని అవుతుందని బెదిరిస్తున్నారన్నారు. ఈ సమస్య కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాలేదని, రాష్ట్రవ్యాప్తంగా సుమారు కోటి ఎకరాల వ్యవసాయ భూములను 22 ఎ లో పెట్టారని, దీనివల్ల రైతులకు రైతుబంధు, ఎరువులు, విద్యుత్ కనెక్షన్లు అందకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# ట్రంప్ తీరుతో అమెరికా చదువులపై విద్యార్థుల్లో అనాసక్తి

**మొదటి పేజీ తరువాయి...**

గ్రాడ్యుయేషన్ కోర్సులలో 3.63 లక్షల మందికి పైగా భారతీయ విద్యార్థులు చేరారు. ఇక 2025-26లో అమెరికా కళాశాలల్లో కోర్సులలో ప్రవేశం కోరే భారత విద్యార్థుల సంఖ్య 15శాతం పడిపోయింది. మరోవైపు 2026 సెమిస్టర్‌లో అమెరికా కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో అంతర్జాతీయ విద్యార్థుల నమోదులో కూడా 1.1 లక్షల తగ్గుదల కనిపించింది. 2025-26లో ఈ సంఖ్య 11.69 లక్షలుగా అంచనా వేయగా.. ఈ ఏడాది ఆ సంఖ్య 10.57 లక్షలకు చేరింది. కఠినమైన వీసా నిబంధనలు, చదువు పూర్తయిన తర్వాత ఉపాధి అవకాశాలపై అనిశ్చితి, సోషల్ మీడియా వెట్టింగ్ వంటి అంశాలే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. అయితే తాజా ఆంక్షల వార్తల కారణంగా అమెరికాలో ఉద్యోగం చేయాలన్న వారి సంఖ్య క్రమంగా తగ్గుతోంది. అలాగే అక్కడ చదువుకోవాలన్న ఆశను కూడా వదులుకుంటున్నారు. ఓపిటి నిబంధలను కఠినతరం చేయడం, వీసా ఫీజులు పెంచి నిబంధనలు మరింత క్లిష్టంగా మార్చడంతో భారతీయ విద్యార్థులు అమెరికావైపు చూసేందుకు ఇష్టపడడం లేదని సర్వేలు చెబుతున్నాయి. అమెరికా ఫస్ట్ నినాదంతో ట్రంప్ ఊగిపోతున్నాడు. అమెరికన్లకే శిక్షణ ఇవ్వాలని అక్కడి టెక్కీ సంస్థలపై ఒత్తిడి పెంచుతున్నారు. హెచ్-1బి వీసాల పై ట్రంప్ ప్రభుత్వం విధించిన కొత్త రుసుమును అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సమర్థించారు. కంపెనీలు విదేశీ ఉద్యోగులను తీసుకోకుండా.. అమెరికన్లను నియమించుకోవాలని సూచించారు. వారికి మెరుగైన శిక్షణ ఇవ్వాలన్నారు.



శ్రీశైలం వడ్డెర సత్రంలో ఒకే కుటుంబానికి చెందిన

# ఐదుగురు ఆత్మహత్య

**నంద్యాల, ఆగస్టు 25 :**

:శ్రీశైలంలో విషాద ఘటన చోటు చేసుకుంది. శ్రీశైలం వడ్డెర అన్నదాన సత్రంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ఊరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. గత 3 రోజులుగా రూమ్ నుంచి బయటకు రాకపోవడంతో పాటు దుర్వాసన రావడంతో అనుమానం వచ్చిన సత్రం నిర్వాహకులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అక్కడకు చేరుకుని తలుపులు తెరచి చూడగా బాత్రూమ్‌లో ముగ్గురు మహిళలు, ఫ్యాన్‌కు ఇద్దరు పురుషులు ఉరివేసుకొని కనిపించారు. మృతులు సుధాకర్(36), గోగుల ఆదిలక్ష్మి(50), మల్లేశ్వరి(45), శ్రీదేవి(33), మణికంఠ(15)గా గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆర్థిక ఇబ్బందులే ఆత్మహత్యకు కారణంగా పోలీసులు భావిస్తున్నారు. శ్రీశైలం వడ్డెర సత్రంలో సంఘటనా స్థలాన్ని ఆలయ ఈవో శ్రీనివాసరావు, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ రమేష్ నాయుడు, ఆత్మకూరు డీఎస్పీ రామాంజి నాయక్ పరిశీలించారు. సుధాకర్ కుటుంబ సభ్యులు.. గత నెల 28వ తేదీన శ్రీశైలం వడ్డెర సత్రం రూమ్ నెంబర్ 11లో రూ. 800 చెల్లించి అద్దెకు తీసుకున్నారు. రెండు రోజుల తర్వాత ఖాళీ చేయాలని సత్రం నిర్వాహకులు చెప్పినప్పటికీ.. అనారోగ్యంతో వచ్చామని, మరికొద్ది రోజులు ఉండి పూజలు చేయించుకుంటామని సుధాకర్ చెప్పినట్లు సమాచారం. రోజుకు 800 రూపాయలు చెల్లిస్తూ వ్దడెర సత్రంలోనే సుధాకర్ కుటుంబ సభ్యులు ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. మృతులు సత్యసాయి జిల్లా బత్తలపల్లి గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. ఐదుగురి మృతదేహాలను కిందకు దించిన శ్రీశైలం పోలీసులు.. శవ పరీక్షల కోసం సున్నిపెంట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అయితే, నిబంధనలకు విరుద్ధంగా వడ్డెర సత్రం యాజమాన్యం.. యాత్రికులకు నెల రోజులపాటు రూమును ఎందుకు అద్దెకు ఇచ్చారనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. మృతిచెందిన వ్యక్తులు శ్రీశైలంలో నెల రోజులపాటు ఎందుకు ఉన్నారనే కోణంలోనూ విచారణ చేపట్టారు.

# కేంద్రంలో కొత్త తరానికి అవకాశం?

**న్యూఢిల్లీ, ఆగస్టు 25 :**

కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ, విస్తరణపై రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చ జరుగుతోంది. పలు రాష్ట్రాల్లో రాబోయే అసెంబ్లీ ఎన్నికలు, భవిష్యత్ రాజకీయ సమీకరణాలు, మంత్రిత్వ శాఖల్లో పనిభారాన్ని తగ్గించే వ్యూహంలో భాగంగా ఈ మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. రాజ్యాంగ నిబంధనల ప్రకారం కేంద్ర మంత్రివర్గంలో గరిష్టంగా 81 మంది సభ్యులకు అవకాశం ఉండగా, ప్రస్తుతం అందులో కొన్ని పదవులు ఖాళీగా ఉన్నాయి. యువతకు, మహిళలకు మరియు వివిధ ప్రాంతాలకు ప్రాతినిధ్యం పెంచే దిశగా ఆలోచనలు సాగుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. పలువురు మంత్రులు బహుళ శాఖల బాధ్యతలను నిర్వహిస్తుండటంతో, పనిభారాన్ని సర్దుబాటు చేసేందుకు ఈ విస్తరణ దోహదపడవచ్చని భావిస్తున్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వివిధ రాష్ట్రాల నుండి కొత్త నాయకులను కేబినెట్‌లోకి తీసుకునే అవకాశం ఉందని చర్చ సాగుతోంది. పనితీరు ఆధారంగా కొంతమంది మంత్రుల బాధ్యతల్లో మార్పులు ఉండవచ్చని, మరికొందరికి కొత్త అవకాశాలు దక్కవచ్చని తెలుస్తోంది. త్వరలోనే ఈ ప్రక్రియకు సంబంధించి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# కిలో షుగర్ రూ. 55.70 పైసలకు చేరిక

## నెలరోజుల్లో రూ. 7.52 పెరుగుదల

## దిగుమతిపై ఆంక్షలు.. టారిఫ్ రేట్ కోటాకు గడువు

**న్యూఢిల్లీ, ఆగస్టు 25 :**



దేశవ్యాప్తంగా చక్కెర ధరలు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముడి చక్కెర దిగుమతికి సంబంధించిన నిబంధనలను సవరించింది. టారిఫ్ రేట్ కోటా కింద దిగుమతి చేసుకునే ముడి చక్కెరను దేశీయ మార్కెట్లోకి తీసుకురావడంలో ఇకపై సరుకు రవాణా ఆధారంగా గడువును నిర్ణయించనుంది. తాజా నిబంధనల ప్రకారం దిగుమతిదారులు బిల్ ఆఫ్ ఎంట్రీ దాఖలు చేసిన తేదీ నుంచి రెండు నెలల్లోపు ముడి చక్కెరను శుద్ధి చేసి, తెల్ల చక్కెరగా దేశీయ మార్కెట్లో విక్రయించాల్సి ఉంటుంది. ఇప్పటివరకు 10 లక్షల మెట్రిక్ టన్నుల ముడి చక్కెర టీఆర్ క్యూ దిగుమతులకు ఒక నిర్దిష్ట తుది గడువు ఉండేది. అక్టోబర్ 31, 2026లోపు ఈ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉండగా.. తాజాగా ఆ విధానాన్ని మార్చి, ప్రతి సరుకుకు ప్రత్యేకంగా రెండు నెలల కాలపరిమితిని నిర్ణయించింది. దిగుమతి చేసుకున్న ముడి చక్కెర ఎక్కువకాలం నిల్వ ఉండకుండా, వేగంగా శుద్ధి చేసి మార్కెట్లోకి తీసుకురావడమే ఈ మార్పు ఉద్దేశంగా కనిపిస్తోంది. చక్కెర ధరలు సామాన్యులపై అదనపు భారం మోపుతున్నాయి. కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం.. జూలై 20న కిలో చక్కెర సగటు చిల్లర ధర రూ.48.18గా ఉండగా.. ఆగస్టు 20 నాటికి అది రూ.55.70కి చేరింది. అంటే కేవలం నెల రోజుల్లోనే కిలోకు రూ.7.52 పెరిగింది. శాతాల పరంగా చూస్తే ఇది సుమారు 15.6 శాతం పెరుగుదల నమోదు చేసుకుంది.

**ఉత్పత్తి తగ్గడమే కారణమా?**

చక్కెర ధరల పెరుగుదలపై కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి స్పందిస్తూ.. చెరకు, చక్కెర ఉత్పత్తిపై ప్రతికూల వాతావరణ పరిస్థితుల ప్రభావం ఉందని తెలిపారు. ముఖ్యంగా ఎల్‌నినో పరిస్థితులు చెరకు పంటను ప్రభావితం చేశాయని, భారత్‌తో పాటు ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో వ్యవసాయ ఉత్పత్తి దెబ్బతిన్నట్లు వివరించారు. దేశంలో ఏడాదికి సుమారు 28 మిలియన్ టన్నుల చక్కెర అవసరం ఉందని, ప్రస్తుతం దేశం వద్ద 20--25 లక్షల టన్నులకు పైగా అదనపు చక్కెర నిల్వలు ఉన్నాయని కేంద్ర మంత్రి తెలిపారు. దిగుమతి నిబంధనల్లో తాజా మార్పుతో ముడి చక్కెర వేగంగా శుద్ధి అయి మార్కెట్లోకి వస్తే.. సరఫరా పెరిగి ధరలపై ఒత్తిడి తగ్గే అవకాశం ఉంది. అయితే రానున్న రోజుల్లో చక్కెర ధరలు ఎలా మారతాయన్నది దేశీయ ఉత్పత్తి, దిగుమతులు, అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది.

# కేంద్ర క్యాబినెట్ విస్తరణ..?

**న్యూఢిల్లీ, ఆగస్టు 25 :**

కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ, విస్తరణపై రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చ జరుగుతోంది. పలు రాష్ట్రాల్లో రాబోయే అసెంబ్లీ ఎన్నికలు, భవిష్యత్ రాజకీయ సమీకరణాలు, మంత్రిత్వ శాఖల్లో పనిభారాన్ని తగ్గించే వ్యూహంలో భాగంగా ఈ మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. రాజ్యాంగ నిబంధనల ప్రకారం కేంద్ర మంత్రివర్గంలో గరిష్టంగా 81 మంది సభ్యులకు అవకాశం ఉండగా, ప్రస్తుతం అందులో కొన్ని పదవులు ఖాళీగా ఉన్నాయి. యువతకు, మహిళలకు మరియు వివిధ ప్రాంతాలకు ప్రాతినిధ్యం పెంచే దిశగా ఆలోచనలు సాగుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. పలువురు మంత్రులు బహుళ శాఖల బాధ్యతలను నిర్వహిస్తుండటంతో, పనిభారాన్ని సర్దుబాటు చేసేందుకు ఈ విస్తరణ దోహదపడవచ్చని భావిస్తున్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వివిధ రాష్ట్రాల నుండి కొత్త నాయకులను కేబినెట్‌లోకి తీసుకునే అవకాశం ఉందని చర్చ సాగుతోంది. పనితీరు ఆధారంగా కొంతమంది మంత్రుల బాధ్యతల్లో మార్పులు ఉండవచ్చని, మరికొందరికి కొత్త అవకాశాలు దక్కవచ్చని తెలుస్తోంది. త్వరలోనే ఈ ప్రక్రియకు సంబంధించి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# రెండు దశాబ్ధాల్లో ఇదే తక్కువ వర్షపాతం

**న్యూఢిల్లీ, ఆగస్టు 25 :**

భారతీయ వ్యవసాయానికి జీవనాధారంగా భావించే నైరుతి రుతుపవనాలు ఈసారి తీవ్ర నిరాశను మిగిల్చేలా ఉన్నాయి! గత రెండు దశాబ్దాల్లో ఎన్నడూ లేనంత బలహీనంగా ఈసారి రుతుపవనాలు ముగియనున్నట్లు వాతావరణ శాఖ వర్గాలు అంచనా వేశాయి. దీర్ఘకాలిక సగటుతో పోలిస్తే వర్షపాతం దాదాపు 15 శాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని, 2009 తర్వాత ఇదే అత్యల్ప స్థాయి అని ఇద్దరు సీనియర్ వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. ప్రపంచంలోనే 6వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన మన దేశంలో వ్యవసాయానికి వర్షాలే ప్రధాన ఆధారం. దేశ వార్షిక వర్షపాతంలో దాదాపు 70శాతం ఈ రుతుపవనాల ద్వారానే వస్తుంది. వర్షాలు ఇలా తగ్గిపోతే పంట దిగుబడులు దెబ్బతినడంతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగే ప్రమాదం ఉంది. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆదాయం తగ్గి ఆర్థిక కష్టాలు చుట్టుముట్టే అవకాశం ఉంది.

**మరింత ఆందోళనకరంగా సెప్టెంబర్ !**

పంటలు చేతికి వచ్చే కీలకమైన సెప్టెంబర్ నెలలో తగినన్ని వర్షాలు కురవకపోతే తీవ్ర నష్టం వాటిల్లుతుంది. పత్తి, సోయాబీన్, మొక్కజొన్న, కంది వంటి ఖరీఫ్ పంటల దిగుబడులు భారీగా పడిపోతాయి. అలాగే గోధుమ, ఆవాలు వంటి రబీ పంటలకు ఎంతో అవసరమైన నేలలోని తేమ కూడా తగ్గిపోతుంది. “మనం రుతుపవనాలపై ఎల్ నినో ప్రభావాన్ని ప్రత్యక్షంగా చూస్తున్నాం. సెప్టెంబర్‌లో ఈ ప్రభావం మరింత తీవ్రంగా ఉండే అవకాశం ఉంది. వర్షపాతంలో రెండంకెల లోటును చూసే ప్రమాదం ఉంది,” అని భారత వాతావరణ శాఖకు చెందిన ఒక సీనియర్ అధికారి తెలిపారు. జూన్-సెప్టెంబర్ సీజన్‌లో సాధారణం కంటే 15 శాతం తక్కువగా, అంటే కేవలం 85 శాతం మాత్రమే వర్షపాతం నమోదు కావచ్చని ఆయన చెప్పారు. 2009 తర్వాత ఇదే అత్యల్ప వర్షపాతం కావడం గమనార్హం. వాతావరణ శాఖ తొలి అంచనాలో పేర్కొన్న 8% లోటుతో పోలిస్తే ఇది దాదాపు రెట్టింపు కావడం ఆందోళన కలిగిస్తోంది. తూర్పు రాష్ట్రాలు మినహా దేశంలోని ఇతర ప్రాంతాల్లో సెప్టెంబర్‌లో సాధారణం కంటే తక్కువ వర్షాలే కురుస్తాయని, దీనివల్ల సీజనల్ లోటు మరింత పెరుగుతుందని సదరు అధికారి వివరించారు. ఈ నెల చివరి నాటికి ఐఎండీ సెప్టెంబర్ నెల అధికారిక అంచనాను విడుదల చేసే అవకాశం ఉంది.

**తొందరగా వెనక్కి తగ్గుతున్న రుతుపవనాలు!**

వాయువ్య ప్రాంతాల నుంచి ఈ ఏడాది రుతుపవనాలు సాధారణం కంటే కొన్ని రోజులు ముందే వెనక్కి వెళ్లే సూచనలు కనిపిస్తున్నాయి. కొత్తగా ఎలాంటి వాతావరణ వ్యవస్థ ఏర్పడకపోతే సెప్టెంబర్‌లోనే ఈ ఉపసంహరణ మొదలుకావచ్చని మరొక వాతావరణ శాఖ అధికారి తెలిపారు. సాధారణంగా జూన్‌లో ప్రవేశించే రుతుపవనాలు సెప్టెంబర్ 17 నుంచి వాయువ్య ప్రాంతాల నుంచి వెనక్కి తగ్గడం ప్రారంభించి, అక్టోబర్ మధ్యనాటికి దేశం పూర్తిగా వీడిపోతాయి.

# మండల్ స్ఫూర్తితో బి.సి లు స్వతంత్ర రాజకీయ శక్తిగా ఎదగాలి

**- ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్**

**- హనుమకొండలో బి.పి మండల్ 108వ జయంతి**

**వరంగల్, ఆగస్టు 25 (భద్రాద్రిన్యూస్):** ఇతర వెనుకబడిన వర్గాలు (ఒబిసి) ల సుదీర్ఘ పోరాటం వల్ల నియమించబడిన మండల్ కమీషన్ నివేదికను బి.సి ల అభివృద్ధికి మేలు చేసే విధంగా అందించిన బి.పి మండల్ (బ్రిందేశ్వర్ ప్రసాద్ మండల్) స్ఫూర్తితో బి.సి లు స్వతంత్ర రాజకీయ శక్తిగా ఎదగాలని ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ అన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్ లో మంగళవారం జరిగిన బి.పి మండల్ 108 వ జయంతికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బి.సి నాయకుల పోరాటం వల్ల నియమించబడిన బి.పి మండల్ ఎంతో శ్రమకోర్చి నివేదికలో 40 అభివృద్ధి సూచనలు పొందుపరచి 40 ఏండ్లు కావస్తున్నా ఆ అంశాల అమలు పట్ల ఈ దేశ పాలకులు ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. మండల్ నివేదికలోని అంశాల అమలు కోసం ఐక్య ఉద్యమాలు చేయాల్సిన అవసరముందని అన్నారు. 1980 లో సమర్పించిన బి.పి మండల్ కమీషన్ నివేదికను 1990 లో ఆనాటి ప్రధాని వి.పి సింగ్ అమలు చేయడానికి పార్లమెంటులో ప్రకటించగానే దేశంలోని రాజకీయ పార్టీలన్నీ ఒకటే గగ్గోలు పెట్టాయని ఆనాటి బిజెపి పార్టీ మద్దతు ఉపసంహరించుకుని వి.పి సింగ్ ప్రభుత్వాన్ని కూలదోసిందని, ఆనాటి నుండి నేటి వరకు బిజెపి ప్రభుత్వం బి.సి లకు వ్యతిరేకంగానే పాలన చేస్తుందని అన్నారు. ఇండియా జనాభాలో 60 శాతం పైగానున్న బి.సి సమాజం ఆది మానవుడి నుండి ఆధునిక మానవ సమాజం వరకు ఎన్నో ఆవిష్కరణలు చేసి అన్ని రంగాల్లో సేవలు అందించి స్వాభిమానంతో జీవించిన బి.సి లు నేడు బతకలేక బలిదానాలు చేసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి.సి ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర నాయకులు డాక్టర్ కూరపాటి రమేష్ మాట్లాడుతూ భారతదేశంలో విద్యా, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లకు వంద సంవత్సరాలకు పైనే చరిత్ర ఉందని, స్వాతంత్రానికి పూర్వమే బ్రిటిష్ పాలనలో కొన్ని ప్రాంతాల్లో, కొన్ని స్వదేశీ సంస్థానాల్లో రిజర్వేషన్లు ఉండేవి. భారత రాజ్యాంగానికి మొట్టమొదటి సవరణ రిజర్వేషన్లకు రాజ్యాంగ బద్ధత కల్పించడం కోసమే చేయబడిందంటే వెనుకబడిన వర్గాల రిజర్వేషన్ల ప్రాముఖ్యత ఎంతో అర్థం చేసుకోవాలి. రిజర్వేషన్లు రాజ్యాంగంలోని సమానత్వ సూత్రాలకు (ఆర్టికల్ 15౹16) వ్యతిరేకమని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. సుప్రీంకోర్టు తీర్పు వ్యతిరేకంగా వెనుకబడిన వర్గాల రిజర్వేషన్లకు మద్దతుగా పెరియార్ చేసిన ఉద్యమంతో 1951 లో పార్లమెంటు లో మొట్టమొదటి రాజ్యాంగ సవరణ చేపట్టి ఆర్టికల్ 15 కు క్లాజు 4 ను చేర్చి ప్రభుత్వం సామాజికంగాను, విద్యా పరంగానూ వెనుకబడిన వర్గాల కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించవచ్చని ఆ క్లాజులో పేర్కొన్నారు. రాజ్యాంగ సవరణ జరిగి 75 ఏండ్లు దాటినా, మండల్ కమీషన్ నివేదిక ఇచ్చి 40 ఏండ్లు దాటినా బి.సి ల బతుకులు మారలేదని దేశాన్ని పాలించే ఆధిపత్య దోపిడి కులాల పాలకులే దీనికి కారణమని అన్నారు.




ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆల్ ఇండియా ఒబిసి జాక్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు తాడిశెట్టి క్రాంతికుమార్ మాట్లాడుతూ బి.పి మండల్ నీతి నిజాయితీకి మారు పేరుగా నిలిచారని, ఆగస్టు 25, 1918 లో బీహార్ రాష్ట్రం మధేపూర్ జిల్లా మోరో గ్రామంలో రాస్ బీహారీ లాల్ మండల్ జమీందారి కుటుంబంలో జన్మించిన బి.పి మండల్ 23 ఏటనే జిల్లా కౌన్సిల్ కు ఎన్నికయ్యారు. జీతం తీసుకోకుండా జుడిషియల్ మేజిస్ట్రేట్ గా పనిచేశారు. 1952 మొదటిసారిగా శాసనసభకు ఎన్నికైన మండల్ ఆరోగ్య శాఖ మంత్రిగా, ఎం.పి గా పనిచేశారు. రామ్ మనోహర్ లోహియా నాయకత్వంలో పనిచేసిన మండల్ 1967 లో బీహార్ లో జరిగిన ఎన్నికల్లో 69 మంది ఎమ్మెల్యేలను గెలిపించి ఫిబ్రవరి 1968 లో బీహార్ ముఖ్యమంత్రిగా పదవి చేపట్టారు. బయట నుండి మద్దతునిచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకుల అవినీతిపై విచారణ జరిగితే ఆ విచారణ బుట్టదాకలు చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల్ పై ఒత్తిడి చేసింది. అయినా నిజాయితీగా కాంగ్రెస్ అవినీతి నాయకులపై చర్య తీసుకున్నారు. దాంతో కాంగ్రెస్ మద్దతు ఉపసంహరించుకోవడంతో ప్రభుత్వం కూలిపోయింది తన ప్రభుత్వం కూలిపోతుందని తెలిసిన నీతికోసం నిలబడిన నాయకుడు బి.పి. మండల్ 1974 లో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి లోక్ నాయక్ జయప్రకాష్ నాయకత్వంలో అవినీతి వ్యతిరేక ఉద్యమంలో పాల్గొని 1977 లో జనతా పార్టీ తరుపున లోకసభకు ఎన్నికయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న




న్యాయవాది రాచకొండ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి రెండు బి.సి వ్యతిరేక పార్టీలేనని, అన్నిపార్టీల కన్నాఎక్కువ కాలం దేశాన్ని పాలించిన కాంగ్రెస్, గత 12 ఏండ్లుగా పాలిస్తున్న బిజెపి బి.సి లకు వ్యతిరేక పార్టీలే. కాంగ్రెస్ అధికారంలో ఉన్నపుడు బి.సి జనగణన చేయనప్పుడు ప్రతిపక్షంలో ఉన్న బిజెపి తాము అధికారంలోకి వస్తె ఒబిసి జనగణన చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒబిసి జనగణన సాధ్యం కాదని నిస్సిగ్గుగా చెప్పి దేశంలోని 80 కోట్ల ఒబిసి లకు మోసం చేసింది. పూర్వ కాంగ్రెస్ పాలకులు ఒబిసి ల సమస్యలను సరిగా అర్థం చేసుకోకుండా ఒబిసి లకు అన్యాయం చేసిందని, ఇకముందు ఒబిసి లకు న్యాయం చేస్తామని, కుల జనగణన సామాజికన్యాయానికి ఎక్స్ రే లాంటిదని కాంగ్రెస్ అధికారంలోకి వస్తె కుల జనగణన జరిపి రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తామని రాహుల్ గాంధీ ప్రకటించారు. తెలంగాణ ఎన్నికల ముందు పెద్ద బహిరంగ సభ పెట్టి స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించి మూడు ఏండ్లు కావస్తున్నా దిక్కు లేని స్థితి అని 42 శాతం రిజర్వేషన్లకు ఉన్న రాజ్యాంగపర అడ్డంకులను తొలగించడంలో కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం శూన్యమని అన్నారు.

వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ బి.సి ల సమస్యల సాధన కోసం, బి.సి జనగణన కోసం, బి.సి లకు విద్య, ఉద్యోగ, చట్టసభల్లో బి.సి లకు రిజర్వేషన్ల కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు జరుగుతున్నాయని అన్నారు. రాజ్యాధికారం ద్వారానే బి.సి లకు విముక్తి జరుగుతుందని అన్నారు. ఈ క్రమంలో కులాలుగా విడగొట్టబడిన బి.సి లు ఏకమై పార్టీలకు, సంఘాలకు అతీతంగా ఐక్యమై బి.పి మండల్ ఆదర్శంగా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.సి.ఐ.ఎఫ్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కూరపాటి రమేష్, ఐ ఎల్ పి ఎ రాష్ట్ర నాయకులు న్యాయవాది జన్ను పద్మ, అసంఘటిత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు నలిగింటి చంద్రమౌళి, ఆల్ ఇండియా ఒబిసి జాక్ నాయకులు తాడిశెట్టి క్రాంతి కుమార్, జల్లెల కృష్ణమూర్తి, సద్గుణ, తాడిశెట్టి కార్తీక్, గొల్లపల్లి, వీరస్వామి, రాచకొండ ప్రవీణ్ కుమార్, మడేల్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేట కోర్టు సాధనలో విశేష కృషి చేసిన సీనియర్ న్యాయవాదికి ఘన సన్మానం



**భద్రాద్రి న్యూస్ -- దమ్మపేట । ఆగస్టు 25:** ప్రజలకు న్యాయం మరింత చేరువ కావాలనే సంకల్పంతో దమ్మపేటలో న్యాయస్థానం ఏర్పాటుకు అవిశ్రాంతంగా కృషి చేసిన సత్తుపల్లి సీనియర్ న్యాయవాది, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ మందడపు రాజేంద్రప్రసాద్‌ను దమ్మపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. దమ్మపేట ప్రాంత ప్రజలు న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోసం కొత్తగూడెం వెళ్లాల్సి రావడంతో, ముఖ్యంగా పేదలు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ పరిస్థితిని గుర్తించిన రాజేంద్రప్రసాద్ దమ్మపేటలోనే కోర్టు ఏర్పాటు చేయాలనే సంకల్పంతో ఎన్నో సంవత్సరాలుగా కృషి చేశారు. ఈ క్రమంలో అనేక కష్టాలు, అవరోధాలు ఎదురైనా వెనుకడుగు వేయకుండా ప్రజల ప్రయోజనమే లక్ష్యంగా నిరంతరం కృషి చేశారు. ఆయన పట్టుదల, అంకితభావం ఫలితంగానే దమ్మపేటలో న్యాయస్థానం ఏర్పాటుకు మార్గం సుగమమైందని పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా దమ్మపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొంది మురళీమోహన్ ఆధ్వర్యంలో సభ్యులు రాజేంద్రప్రసాద్‌ను ఘనంగా సత్కరించి, ఆయన సేవలను అభినందించారు. కార్యక్రమంలో దమ్మపేట జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ డాక్టర్ బి. భవాని, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ లక్కినేని నరేంద్రబాబు, వైస్ ప్రెసిడెంట్ శ్యాం సుధాకర్, సత్తుపల్లి సీనియర్ న్యాయవాది, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు టి. ఆడమ్స్, న్యాయవాదులు తుమ్మ రాంబాబు, దారా మాధవరావు, కాలం సంధ్యారాణి, సంజయ్, భవాని కృష్ణ యాదవ్, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రమేష్ జ్ఞాపకార్థం కేక్ కటింగ్..

*- కారేపల్లి యువత ఘన నివాళి*



**కారేపల్లి,ఆగస్టు 25 (భద్రాద్రి న్యూస్ రాములు ):** కారేపల్లి మండలానికి చెందిన యువకుడు అదెర్ల రమేష్ జ్ఞాపకార్థం కారేపల్లి యువత, స్నేహితులు, అభిమానులు ఘనంగా నివాళులర్పించారు. రమేష్ గత ఏడాది మృతి చెందడంతో, ఆయన పుట్టినరోజును పురస్కరించుకుని స్నేహితులు, యువత ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్‌తో తమకున్న అనుబంధాన్ని స్నేహితులు, శ్రేయోభిలాషులు గుర్తుచేసుకున్నారు. రమేష్ భౌతికంగా తమ మధ్య లేకపోయినా, ఆయన జ్ఞాపకాలు ఎప్పటికీ తమతోనే ఉంటాయని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ నివాళులర్పించారు. అనంతరం రమేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కారేపల్లి యువత, రమేష్ స్నేహితులు, అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొని ఆయనను స్మరించుకున్నారు. ప్రతి సంవత్సరం రమేష్ జ్ఞాపకార్థం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆయన జ్ఞాపకాలను చిరస్థాయిగా నిలుపుతామని యువత తెలిపారు.

# బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మహమ్మద్ తాజుద్దీన్ మృతి పట్ల సంతాపం




**కారేపల్లి, ఆగస్టు 25(భద్రాద్రి న్యూస్ రాములు ):** బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా ముస్లిం మైనారిటీ విభాగం అధ్యక్షుడు మహమ్మద్ తాజుద్దీన్ గుండెపోటుతో మృతి చెందడం పట్ల బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహమ్మద్ తాజుద్దీన్ మృతి పార్టీకి, మైనార్టీ వర్గాలకు తీరని లోటని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలు, కృషి ఎప్పటికీ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు.తాజుద్దీన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షిస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దైవాన్ని ప్రార్థిస్తున్నట్లు షేక్ గౌసుద్దీన్ తెలిపారు.

# పచ్చదనంతో గ్రామాన్ని తీర్చిదిద్దుతాం..

*- సర్పంచ్ ప్రవీణ్*



**కారేపల్లి, ఆగస్టు 25(భద్రాద్రి న్యూస్ రాములు):** అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, గ్రామంలో పచ్చదనం పెంపు లక్ష్యంగా గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ దండు ప్రవీణ్ మాట్లాడుతూ.. గ్రామాన్ని పచ్చదనంతో, పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు గ్రామ పంచాయతీ తరపున అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించి, అవి పెద్దయ్యే వరకు బాధ్యతగా కాపాడుతామని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఎంపీడీవో బి. పద్మ మాట్లాడుతూ.. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి, క్రమం తప్పకుండా నీరు అందిస్తూ సంరక్షించాలని కోరారు. చెట్లు స్వచ్ఛమైన గాలి, నీడ అందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో ఏపీవో అప్పారావు, ఈసీ సుధీర్, కార్యదర్శి కృష్ణవేణి, బీఎఫ్‌టీ వసంత్, వీఓఏ బాలకృష్ణ, మేట్ అజ్మీరా సురేష్, పంచాయతీ సిబ్బంది, వేజ్ సీకర్స్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా వన మహోత్సవం

**- ఉగాదిపాడు గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట మొక్కలు నాటి పచ్చదనానికి శ్రీకారం**



**కారేపల్లి, ఆగస్టు 25 (భద్రాద్రి న్యూస్ రాములు):** వన మహోత్సవంలో భాగంగా ఉగాదిపాడు గ్రామపంచాయతీ పరిధిలో పచ్చదనం పెంపే లక్ష్యంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. గ్రామంలో పచ్చదనం పెంపొందించేందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మరిన్ని మొక్కలు నాటే కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉపేందర్, వార్డు సభ్యుడు నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి వాంకుడోత్ కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

*- పల్లెల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు చేస్తాం*

*- మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ జి.శ్రీదేవి*



**కామేపల్లి,ఆగస్టు 25 (భద్రాద్రి న్యూస్):** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు కామేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ జి.శ్రీదేవి తెలిపారు. ?కామేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పండితాపురం,జాస్తి పల్లి,భాషిత నగర్ , పింజరమడుగు గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ శిబిరాల్లో గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ... ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వర్షాకాలం,మార్పుల వల్ల వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించడం పట్ల రోగులు,ప్రజలు ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

# బీసీ వర్గాల హక్కుల కోసం జీవితకాలం పోరాడిన బిందేశ్వర్ ప్రసాద్ మండల్ యాదవ్

*- మండల్ జయంతి వేడుకలలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్*



**కామేపల్లి,ఆగస్టు 25 (భద్రాద్రి న్యూస్):** బీసీ ఎస్సి ఎస్టీ వర్గాల అభ్యున్నతి కోసం జీవితకాలం పోరాడి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో 27% రిజర్వేషన్ సాధించి పెట్టిన వ్యక్తి బిందేశ్వర్ ప్రసాద్ మండల్ యాదవ్ కి గౌరవ సూచికంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారతరత్న బిరుదు ఇచ్చి ఆయన జయంతి ని అధికారికంగా నిర్వహించాలని డిసిసిబి డైరెక్టర్ అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని పండితాపురం గ్రామంలో బిందేశ్వర ప్రసాద్ మండల్ యాదవ్ 108 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ బిందేశ్వర ప్రసాద్ మండల్ యాదవ్ బిహార్ లోని అత్యంత ధనిక యాదవ జమీందారీ కుటుంబంలో 1918 ఆగస్టు 25న జన్మించారని జమీందారీ కుటుంబంలో పుట్టి సోషలిస్టు భావాలతో నాటి అగ్ర కుల భావాలను వ్యతిరేకించి బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం అధికార పార్టీలో ఎంపీగా ఉన్నప్పటికీ, బీసీల కోసం ప్రతిపక్ష పాత్ర పోషించి పోరాడినరని వెల్లడించారు. బీహార్ రాష్ట్రానికి 7వ ముఖ్యమంత్రిగా పనిచేసి, అనేక విప్లవాత్మక సంస్కరణలు చేపట్టారని ఆ తర్వాత అధికార పార్టీలో కేంద్ర మంత్రిగా పనిచేసే దేశం నలుమూలల పర్యటించి బలహీనవర్గాలు అనుభవిస్తున్న దుస్థితి చూసి కలత చెంది 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని నివేదిక అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ,ఎస్టీ మైనారిటీల నాయకులు పాటిబండ్ల ప్రసాద్, బాదావత్ నాగరాజు,తురక బిక్షం మధ్యాహ్నపు వెంకన్న, అయూబ్, చల్లా మల్లయ్య, దేరంగుల రామారావు,మేకల లక్ష్మీనారాయణ, దుద్దుకూరి వెంకన్న, రాములు,శంకర్, దస్రు,తదితరులు పాల్గొన్నారు.

# మోంటెస్సోరి స్కూల్లో ఘనంగా ఓనం వేడుకలు

**ప్రిన్సిపాల్ మినీ జోజో ఆధ్వర్యంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు**



**కారేపల్లి, ఆగస్టు 25(భద్రాద్రి న్యూస్ రాములు ):** కారేపల్లిలోని మోంటెస్సోరి స్కూల్లో ఓనం పండుగ వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ మినీ జోజో ఆధ్వర్యంలో జరిగిన వేడుకలు పాఠశాలలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పాయి. విద్యార్థులు రంగురంగుల పూలతో అందమైన పూకళం ఏర్పాటు చేయగా, సంప్రదాయ కేరళ దుస్తుల్లో చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ప్రదర్శించిన తిరువాతిరకళి నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మినీ జోజో మాట్లాడుతూ.. ఓనం పండుగ సమృద్ధి, ఐక్యతకు ప్రతీక అని అన్నారు. విద్యార్థులకు మన దేశంలోని వివిధ సంస్కృతులు, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను చిన్ననాటి నుంచే పరిచయం చేయాలనే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేసి ఓనం శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి..

*- ప్రభుత్వానికి సీపీఎం డిమాండ్*




**కారేపల్లి, ఆగస్టు 25(భద్రాద్రి న్యూస్ రాములు ):** జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, వారి న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన వైరా నియోజకవర్గ స్థాయి పాదయాత్ర మంగళవారం కారేపల్లి మండల కేంద్రానికి చేరుకుంది. కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించడంతో పాటు ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం, పిల్లలకు ఉచిత విద్య, కుటుంబాలకు ఉచిత వైద్యం వంటి సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. కారేపల్లి మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించి పేదలు, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కోసం కేటాయించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సీపీఎం పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. పాదయాత్రకు సీపీఎం నాయకులు స్వాగతం పలికి కామేపల్లి మండల సరిహద్దు వరకు పాల్గొని వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కే. నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాష్, మక్కా సీతారాములు, బాధావతి శ్రీనివాస్, పోలంపల్లి సర్పంచ్, దిశ కమిటీ సభ్యురాలు హేమలత బాలాజీ, వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

www.bhadradrinews.com
భద్రాద్రి న్యూస్
తెలుగు దినపత్రిక
Bhadradrinews Telugu Daily
Follow :
@bhadradrinews
బుధవారం
26 । ఆగస్టు । 2026
www.bhadradrinews.com
epaper.bhadradrinews.com
ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# వనమహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభోత్సవం

- గ్రామ సర్పంచ్ ఆరెం అచ్చమ్మ
- మండల అభివృద్ధి అధికారి ధరావత్ సోమ్లాల్
- కెప్టెన్ బంజార గ్రామంలో ఘనంగా వనమహోత్సవం
- ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించాలి
- పచ్చని చెట్లు ప్రగతి ప్రకృతి మెట్లు
- భావితరాలకు జీవన ఆధారం పండ్లు ఫలాలు






**కామేపల్లి,ఆగస్టు 25 (భద్రాద్రి న్యూస్):** మండలంలోని కెప్టెన్‌బంజార గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమం మంగళవారం గ్రామ సర్పంచ్ ఆరెం అచ్చమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటారు. పచ్చదనం, పర్యావరణ పరిరక్షణపై గ్రామస్తులకు సర్పంచ్ అవగాహన కల్పించారు. మొక్కలను నాటి వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సర్పంచ్ అచ్చమ్మ తెలిపారు. మొక్కలు నాటిన ప్రతి మనిషి ప్రాణంగా కాపాడవలసిన బాధ్యత మనపై ఉందని చెట్టు పెద్ద వృక్షంగా మారి కార్బన్ డియాక్సైడ్ తో పాటు చెడు గాలులను పిలిపించుకొని ప్రతి మనిషికి జీవులకు చెట్టు ద్వారా మంచి ఆక్సిజన్ ఇస్తుందని మొక్క నాటిన ప్రతి మనిషికి చెట్టుగా మారి పండ్ల ఫలాలను ఆహారంగా ఇస్తుందని ఇట్టి వల్ల మన ఆరోగ్యం ఆనంద దైవకంగా సాగుతుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ధరావత్ సోమలాల్,ఏపీఓ శ్రీ రాణి,సెక్రటరీ రాంలాల్,ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీను , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత



**కొత్తగూడెం అర్బన్, ఆగస్టు 25 (భద్రాద్రి న్యూస్) :** "మొక్కని నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం" అనే సందేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం--2026లో భాగంగా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్‌లోని రామచంద్ర పార్కులో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మూడ్ గణేష్, కమిషనర్ సుజాత మొక్కలు నాటి మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి పెద్దవిగా పెంచినప్పుడే వన మహోత్సవం లక్ష్యం నెరవేరుతుందన్నారు. ప్రతి ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటి, పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. "నేడు మనం నాటే ప్రతి మొక్క.. రేపటి తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందిస్తుంది. పచ్చని నగరాన్ని నిర్మించేందుకు ప్రజలంతా బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలి" అని మేయర్, కమిషనర్ సందేశమిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొని మొక్కలు నాటారు. 15వ డివిజన్ కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ కూడా మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో వన మహోత్సవం



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 25 (భద్రాద్రి న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అన్నపురెడ్డిపల్లి పలు ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం వనమహోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి మొక్కలు నాటారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, అన్నదేవం, రాజపురం, ఎర్రగుంట ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద కుమార్ పాల్గొన్నారు. ప్రతీ ఒక్కరూ ఒక మొక్కనాటి దానిని సంరక్షించాలని సూచించారు. అప్పుడే పర్యావరణ సమతుల్యత సాధించబడుతుందని తెలియజేసారు. ఈ వనమహోత్సవ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రధానాచార్యులు బాలరాజు, అధ్యాపకులు, అన్నదేవం, రాజాపురం ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈరు, రమేష్, ఎర్రగుంట ఉన్నత పాఠశాల ఇంచార్జి సునందరెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సర్పంచ్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో స్టేషన్ బేతంపూడి గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమం



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 25 (భద్రాద్రి న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ మండలం స్టేషన్ బేతంపూడి గ్రామపంచాయతీ పరిధిలోని కాళీగా ఉన్నటువంటి ప్రదేశాలలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగవారం మొక్కలు నాటడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎపీడి విజయ భాస్కర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడినారు. వారు మాట్లాడుతూ... ప్రతి గ్రామ పంచాయతీలోని ప్రభుత్వ కార్యాలయం లోని కాళీ ప్రదేశంలోనే రోడ్ల వెంబడి మొక్కలు నాటడం వల్ల ఆక్సిజన్ శాతం పెరిగి గ్రామంలోని ప్రజలకు ఆయువు పెంచుతుందని, అదేవిధంగా పల్లెలు పచ్చగుంటనే అభివృద్ధి చెందినట్టు అని ప్రతి ఒక్కరు రెండు మొక్కలు నాటే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు అదేవిధంగా సుజాతనగర్ ఎంపీడీవో భారతి మాట్లాడుతూ... సుజాతనగర్ మండలంలోని ఉన్నటువంటి 13 పంచాయతీల్లోని ప్రతి ఒక్క పంచాయతీలో వన మహోత్సవ కార్యక్రమం సర్పంచ్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు ఈ యొక్క కార్యక్రమంలో సుజాతనగర్ ఎంపీఓ గాంధీ మరియు గ్రామ సర్పంచ్ వాంకులోత్ శ్రీకాంత్ పంచాయతీ, కార్యదర్శి బి వసంత, పంచాయతీ ఉప సర్పంచ్ సక్రం, వార్డు సభ్యులు, టీఏ, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఆత్మగౌరాన్ని కాపాడి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలి

- గృహ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి
- జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు సాధించేవరకు నిరంతర పోరాటం
- కామేపల్లి మండలంలో టియుడబ్ల్యూ జేఎఫ్ ఆధ్వర్యంలో పాదయాత్ర
- మండల తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేత



**కామేపల్లి,ఆగస్టు 25 (భద్రాద్రి న్యూస్):** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు సాధించేవరకు పోరాటం నిరంతరం కొనసాగిస్తామని టియూడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఖదీర్ శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు.ఇండ్ల స్థలాల సాధన కోసం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాదయాత్ర కామేపల్లికి మంగళవారం చేరుకుంది. కామేపల్లి మండల జర్నలిస్టులు ప్రెస్ క్లబ్ గౌరవ ధ్యక్షుడు మాజీ అధ్యక్షుడు తెల్లబోయిన రాము, కొర్ర గోపి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కామేపల్లి మండల కేంద్రంలో పాదయాత్ర నిర్వహించి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాహసిల్దార్ శ్రీనివాసరావుకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కామేపల్లి మండలంలో 30 సంవత్సరాల నుండి జర్నలిస్టులు సేవలందిస్తున్నారని. వివిధ పార్టీలు అధికారం లో ఉన్నప్పటికీ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో విఫలం చెందారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కామేపల్లి మండలం కేంద్రంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**వివిధ పార్టీల నాయకుల సంఘీభావం**




కామేపల్లి మండలంలో నిర్వహించిన జర్నలిస్టుల పాదయాత్ర కు టిడిపి మండల అధ్యక్షులు పుచ్చకాయల సత్యనారాయణ, సీనియర్ నాయకులు పుచ్చకాయల రామకృష్ణ, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మల్లెంపాటి శ్రీనివాసరావు, అజ్మీర రాజు,కామేపల్లి గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు కన్నమల రాంబాబు, నాయకులు జెల్లి రాములు,సిపిఎం పార్టీ మాజీ మండల కార్యదర్శి బాదావత్ శ్రీను వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు సంఘీభావం తెలిపి పాదయాత్రలో పాల్గొని జర్నలిస్టుల సమస్యలపై ప్రసంగించారు.ఈ కామేపల్లి మండలంలో జర్నలిస్టులు ఇటు ప్రజలకు అటు అధికారులకు రాజకీయ పార్టీలకు అనుసంధానంగా ఉంటూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రత్యేక సంక్షేమ పథకాల అభివృద్ధి పనులు కార్యక్రమాలుపై సుదీర్ఘగా ప్రతి గ్రామాలలో రాత్రిని బబులు తిరుగుతూ విషయాలు స్వీకరించి ఎప్పటికప్పుడు ప్రజల్లో చేరేందుకు కృషి చేసిన ఘనత జర్నలిస్టుకే దక్కుతుందని వారు పేర్కొన్నారు. ఏ మారుమూల ప్రాంతంలో ఉన్న విషయాలు తెలుసుకుని చేరవేసేలో జర్నలిస్టుల పాత్ర కీలకమని వారికి తక్షణమే ఇళ్ల స్థలాలు గృహ నిర్మాణానికి ప్రభుత్వం నుండి నిధులు కేటాయించి ఆదుకోవాలని వారి సేవలను కొని ఆడారు ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘ నాయకులు ప్రజాప్రతినిధులు సంఘీభావం తెలుపుతూ కృతజ్ఞతలు తెలుపుతూ స్వాగతం పలికారు



# శ్రమిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు: నీలం మధు ముదిరాజ్

**సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ పరీక్షలో అసిస్టెంట్ కమాండెంట్ ఉద్యోగానికి ఎంపికైన భాస్కర్ కు సన్మానం... గతంలో తన కోచింగ్ కు సాయం చేసిన నీలం మధుకు ధన్యవాదాలు తెలిపిన భాస్కర్..**

**పటాన్ చెరు ఆగస్టు 25:**

విద్యార్థులు కష్టపడి చదువుకుని శ్రమిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించొచ్చు అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ పిలుపునిచ్చారు. మంగళవారం నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం, పోమ్యా నాయక్ తండాకు చెందిన ధారావత్ భాస్కర్ యుపిఎస్సి నిర్వహించిన 'సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్' పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, అసిస్టెంట్ కమాండెంట్ ఫలితాల్లో దేశంలోనే 58వ ర్యాంక్, ఎస్టీ కేటగిరీ విభాగంలో ఆల్ ఇండియా 1వ ర్యాంక్ సాధించారు. గతంలో భాస్కర్ కోచింగ్ నిమిత్తం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు నీలం మధు ముదిరాజ్ అతనికి సహాయం అందించడమే కాకుండా, శిక్షణ సమయంలోనూ నిరంతరం ప్రోత్సహించి చేయూతనందించారు.ఉన్నత ఉద్యోగానికి ఎంపికైన అనంతరం ధారావత్ భాస్కర్, ఈ రోజు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ ను తన కార్యాలయంలో కలిసి తనకు అందించిన సహాయ సహకారాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి సత్కరించారు . ఈ సందర్భంగా భాస్కర్ పట్టుదల, కష్టపడే తత్వాన్ని నీలం మధు అభినందిస్తూ అతడిని శాలువాతో సన్మానించారు.అనంతరం నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతానికి చెందిన యువకుడు పట్టుదలతో చదివి కేంద్ర ప్రభుత్వంలో అసిస్టెంట్ కమాండెంట్ లాంటి ఉన్నత స్థాయి ఉద్యోగం సాధించడం ఎంతో గర్వకారణమని, నేటి యువతకు భాస్కర్ ఆదర్శమని కొనియాడారు. భవిష్యత్తులో భాస్కర్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.




# వికలాంగులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడం మనందరి బాధ్యత

**వికలాంగుల సాధికారత కార్యక్రమంలో పాల్గొన్న పట్వారీ శశిధర్**

**కూకట్ పల్లి, ఆగస్టు 25 :**

వికలాంగులను సమాజంలో ఒకరిగా చూస్తూ వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించడం మనందరి బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారి శశిధర్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్, ఎల్లమ్మబండ పీజేఆర్ నగర్ లో వికలాంగుల కోసం, సామాజిక న్యాయం కోసం సమగ్ర సమాజాల నిర్మాణం -- వికలాంగుల సాధికారత (2026--2030) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వికలాంగుల సంక్షేమం, వారి హక్కులు, ఆత్మవిశ్వాసం, సమాజంలో సమాన అవకాశాల కల్పనపై అవగాహన కల్పించారు. ఈ సేవా కార్యక్రమంలో "ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు" పట్వారీ శశిధర్ ముఖ్యఅతిధిగా పాల్గొని కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. ఈ సందర్భంగా పట్వారీ శశిధర్ మాట్లాడుతూ వికలాంగుల సాధికారత కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పాల్గొనడం నాకు ఎంతో సంతోషంగా ఉందిని, వికలాంగులు సమాజంలో ఎవరికీ తక్కువ కాదు. వారికి సమాన అవకాశాలు, గౌరవం, విద్య, ఉపాధి, అవసరమైన సహాయ సహకారాలు అందించడం మనందరి బాధ్యత, వికలాంగులకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. వికలాంగులకు అండగా నిలిచి, వారిని సమాజంలో సమాన భాగస్వాములుగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేయటానికి తన వంతు సహాయం కుడా చేస్తా అని ఆయన అన్నారు. ఇలాంటి గొప్ప సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సేవ సంస్థ సభ్యులు, నాయకులు నాగ భూషణ్, శ్రీనివాస్, మహేష్, రఫీక్, సుధాకర్, రవీందర్, అరుణ్, బాబ్జి, ప్రవీణ్, వాలంటీర్స్, వికలాంగుల, కాలనీవాసులు, మహిళలు, యువకులు మరియు టీం పట్వారీ తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారం శక్తి ఎన్క్లేవ్ లో భారీ కొండచిలువ సంచారం



**భయాందోళనలో కాలనీ వాసులు**

పటాన్ చెరు ఆగస్టు 25 :బొల్లారం డివిజన్ పరిధిలోని శక్తి ఎన్క్లేవ్ లో భారీ కొండచిలువ సంచారం చేస్తూ ఉండటంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. గత రాత్రి సమయంలో సుమారు పది అడుగుల పొడవు ఉన్న కొండచిలువ కాలనీలోని ఖాళీ ప్రదేశంలో సంచరించడం స్థానికుల కంట పడింది. దీంతో స్థానికులు భయాందోళనలకు గురి కావడంతో పాటు, మరిన్ని పాములు ఈ ప్రాంతంలో ఉ ండవచ్చని అనుమానిస్తున్నారు. శక్తి ఎన్క్లేవ్ కు ఆనుకుని ఉన్న కుడికుంట లో అనేక రకాల వ్యర్థ పదార్థాలు, ముఖ్యంగా చికెన్ వ్యర్థాలు, కుళ్ళిన గుడ్లు పారబోయడంతో వాటి కోసం ఇలాంటి సర్పాలు, విష కీటకాలు సంచరించడం పరిపాటిగా మారింది. శక్తి ఎన్క్లేవ్ ఏర్పడి దశాబ్ద కాలం గడుస్తున్నా ఆ కాలనీలో సంపూర్ణ రోడ్డు నిర్మాణం కానీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాల సౌకర్యం లేదు. ఈ విషయాన్ని కాలనీ వాసులు అటు అధికారులు, ఇటు రాజకీయ నాయకులకు ఎన్నో సార్లు మొరపెట్టుకున్నారు. అయినప్పటికీ సమస్యలు పరిష్కారం చేయకపోగా,తమ కాలనీ అభివృద్ధికి కనీస నిధులు కేటాయించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ కాలనీ లో మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ముక్త కంఠంతో కోరుతున్నారు.

# నోటీసులు అందుకున్న ఓటర్లు ఈ కేంద్రాలలో సరిచేసుకోవచ్చు

**బుద్వేల్, ఆగస్టు 25 :**

సర్ కార్యక్రమంలో నోటీసులు అందుకున్న ఓటర్లు ఈ నెల 27 నుంచి జరుగబోయే హియరింగ్ కార్యక్రమాలలో పాల్గొని తమ ఓటు కు సంబందించిన దృవ పత్రాలు సమర్పించి ఓటు హక్కును పదిలపరచుకోవలని రాజేంద్రనగర్ తహసీల్దార్, అసిస్టెంట్ ఎలక్ట్రోల్ ఆఫీసర్ గా ఉన్న బొమ్మ రాములు తెలిపారు. అందుకోసం 27న వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బాబుల్ రెడ్డి నగర్ లోని మహిళా భవనంలో మూడు పోలింగ్ బూత్లకు సంబందిం చి ఓటర్ల నుంచి దృవ పత్రాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో 14 పోలింగ్ బూత్లకు సంబందించి దృవ పత్రాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. శాస్త్రీపురం కింగ్స్ కాలనీలోని ఎక్సల్ ఎడ్జ్ స్కూల్ ఆవరణలో 39 పోలింగ్ బూత్లకు సంబందించిన ఓటర్లనుంచి విడతల వారిగా దృవ పత్రాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కాటేదాన్ టీఎన్జవోస్ కాలనీలో 18 పోలింగ్ బూత్లకు సంబందించి నోటీసులు అందుకున్న ఓటర్ల నుంచి దృవ పత్రాలను తీసుకోవడం జరుగుతుందన్నారు. గణేశ్నగర్ పొదుపు సంఘం ఆవరణలో ఐదు పోలింగ్ బూత్ లకు సం బందించి నోటీసులు అందుకున్న ఓటర్ల నుంచి దృవ పత్రాలు తీసుకోవడం జరుగుతుందన్నారు

**అత్తాపూర్ సర్కిల్ పరిధిలో...**

నోటీసులు అందుకున్న మ్యాపింగ్ చేసుకోని ఓటర్లు,



అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్, ఏ ఈ ఆర్ ఓ మల్లయ్య



రాజేంద్రనగర్ తహసిల్దార్, ఏ ఈ ఆర్ ఓ బొమ్మ రాములు

పేర్లు తప్పులున్న ఓటర్లు ఈ నెల 27 నుంచి ఏర్పాటు చేసిన కేంద్రాలలోకి వెళ్లి సరైన దృవ పత్రాలు అందజేసి ఓటును ఉండేలా చూడాలని అతాపూర్ సర్కిల్ ఉప కమిషనర్, అసిస్టెంట్ ఎలక్ట్రోల్ ఆఫీసర్ మల్లయ్య తెలిపారు. బుద్వేల్ అంగన్ వాడీ స్కూల్, కాటేదాన్ మహిళా భవనం, హసన్ నగర్ నూరానీ మసీదు, బాబుల్ రెడ్డినగర్ ప్రభుత్వ పాఠశాల, హసన్ నగర్ అక్సర్ ఎ మసీదు, అత్తాపూర్ సర్కిల్ కార్యాలయం, హైదరగూడ వార్డు కార్యాలయం, చింతల్మెట్ ప్రభుత్వ పాఠశాలలో బీఎల్ఎ లు అసిస్టెంట్ ఎలక్ట్రోల్ ఆఫీసర్ అందుబాటులో ఉంటారన్నారు. నోటీసులు అందుకున్న ఓటర్లు సరైన దృవ పత్రాలు అందజేసి ఓటు ను పదిలం చేసుకోవాలన్నారు.